

అధ్యక్షుని కలం నుండి ...

తెలుగు కళా సమితి సభ్యులకు , శ్రేయోభిలాషులందరి కీ శ్రీ శోభకృతు నామ సంవత్సర (2023) ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు.

న్యూజెర్సీ తెలుగు కళా సమితి ఉగాది సంబరాలను శనివారం, ఏప్రిల్ 22,2023న సేరెవిల్లే వార్ మెమోరియల్ హై స్కూల్, సేరెవిల్లే లో ఆనందోత్సాహాలతో జరుపుకున్నాము . కన్నుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 1200 మందికి పైగా సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. సుమారు 250 మంది పిల్లలను ఈ సంబరాలలో భాగస్వామ్య చేసాము. ఎప్పుడూ ఉండే కళా కార్యక్రమాలతో పాటుగా అంతర్జాతీయ రోబోటిక్స్ ప్రదర్శనను , సుమారు 25 మంది పిల్లలతో భగవద్గీత అంత్యాక్షరి కార్యక్రమం, పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమం మరియు సంప్రదాయేతర ఉపాధులను ఎంచుకున్న మహిళలతో మహిళా సదస్సు నిర్వహించాము. అంతర్జాతీయ రోబోటిక్స్ ప్రదర్శనలో అనేకమంది విదేశీయులు కూడా పాల్గొని విజయవంతం చేయటం ద్వారా మన సంస్థ స్థాయిని పెంచగలిగాము. ఇక మనం తెలుగు కళా సమితి 40వ వార్షికోత్సవం నిర్వహించటానికి సన్నద్ధులం అలవడుతున్నాము.

మీ అందరి సహాయ సహకారాలతో మరిన్ని చక్కటి కార్యక్రమాలు చేయాలనీ మా సంకల్పం. మీ సద్విమర్శలని, సలహాలని పంపించాలని నా మనవి .

మీ

మధు రాచకుళ్ళ

అధ్యక్షులు, తెలుగు కళా సమితి